## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.**28-12-2007** శుక్రవారం ఉదయం గం.**10.30** ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: **19-12-2007.**

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

### ఎ జెం డా

**1/286-** ది.**26-10-07**ఉదయం గం.**10.30**ని॥లకు మరియు ది.**27-10-07**ఉదయం గం.**10.30**ని॥లకు జరిగిన సాధారణ మరియు ది.**29-11-07**మధ్యాహ్నము గం.**3.00**లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశముల తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/287** -విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/288** -విజయవాడ పట్టణ మున్సిపల్ లిమిట్స్‌ను (ఎక్స్‌టెన్షన్) పెంచుటలో భాగంగా అప్పటి మున్సిపల్ కౌన్సిల్ వారి తీర్మానములను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన వివిధ ఉత్తర్వుల మేరకు అప్పటి నగర శివార్లలోని పంచాయితీలు అయిన పటమట, గుణదల, భవానీపురము, పాయకాపురము, కుందావారి కండ్రిక మొదలగు గ్రామములను విజయవాడ నగరములో విలీనం చేయుట జరిగినది. చివరిసారిగా పాయకాపురం మరియు కుందావారి కండ్రికలలో కొంత భాగము ప్రభుత్వం వారి జి.ఓ.ఎం.ఎస్. నెం.**265** ఎం.ఏ., తేది: **19-5-89** ననుసరించి విజయవాడ మున్సిపల్ లిమిట్స్‌లో చేర్చుట జరిగినది.

ప్రస్తుతము నగర పరిధి సుమారు **58** చ.కి.మీ. కలిగి దాదాపు **10** లక్షల జనాభాతోను మరియు దాదాపు **4 - 5** లక్షలు సందర్శక జనాభాతోను ఉండుట వలన మరియు నగరములో విస్తరించియున్న వివిధ పర్వతాలు, దక్షిణ భాగంలో ఉన్న కృష్ణా నది, ఉత్తర భాగంలో ఉన్న బుడమేరు, మధ్య నుండి ప్రవహించుచున్న **3** యిరిగేషన్ కాలువల కారణంగా నగర విస్తరణ అస్తవ్యస్తముగా మారి, ఉన్న రోడ్లన్నియూ చాలా యిరుకుగా పరిణమించి ప్రజా జీవనానికి చాలా ఆటంకముగా మారినవి. అంతేగాక నగరములో పార్కులు, గ్రీనరీ మొదలగునవి అభివృద్ధిపరచి పర్యావరణ పరిరక్షణ మరియు ఆహ్లాదకర వాతావరణం కల్గించటం చాలా కష్టసాధ్యమైనది. యిట్టి పరిస్థితులలో స్థలాభావము వలన మౌలిక సదుపాయముల కల్పన మరియు అల్పాదాయ వర్గాల వారికి మరియు మురికివాడల వారికి తగిన గృహ వసతి కల్పించటానికి వీలు లేకుండా పోయినది.

ప్రస్తుతము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారిచే అనేక పట్టణ మరియు పురపాలక అభివృద్ధి పథకాలు చేపట్టబడుచున్నవి. ఈ పథకాల ద్వారా పట్టణ పేదలకు గృహ సౌకర్యాలు మరియు మంచినీటి సరఫరా, రోడ్లు, కాలువలు మొదలగు మౌలిక సదుపాయాల కల్పన, విద్యా, వైద్యం వంటి సామాజిక అవసరాల ఏర్పాటులకుగాను అనేక పథకాలు ప్రకటించబడుచున్నవి. యిటీవల కేంద్ర ప్రభుత్వం వారిచే JNNURM పథకం, VAMBAY పథకం, APURMS పథకాలు వగైరాల ద్వారా విజయవాడ నగరానికి లబ్ధిచేకూరే విధంగా ప్రణాళికలు పంపుట జరిగినది. యిప్పటికే విజయవాడ నగరానికి ఆయా పథకాల క్రింద నిధులు మంజూరు చేయబడిన విషయము విధితమే. యిట్టి సంక్షేమ పథకాల ద్వారా నిధులు మంజూరుకుగాను జనాభా మరియు విస్తీర్ణములను ప్రాతిపదికగా తీసుకొని చేయబడిన వర్గీకరణే ప్రాతిపధిక. ఉదాహరణకు అధిక మొత్తంలో UGD లేదా హౌసింగ్ పథకాలు మంజూరు కావలసిన యెడల ఆయా పథకాలకు కావలసిన Sewerage Treatment ప్లాంటు, పంపింగ్ స్టేషన్‌లు వగైరాలు కట్టడానికి కావలసిన స్థలాన్ని చూపించవలసి యున్నది. అదే విధముగా పట్టణ, పేద ప్రజలకు నివాస గృహాల పథకానికి కూడా తగినంత స్థలం కావలసి యున్నది. కనుక విస్తీర్ణము జనాభా ప్రాతిపధికన జరిగే వర్గీకరణలో యితర నగరాలతో పోల్చినపుడు విజయవాడ నగరం వెనుకబడే ప్రమాదం ఉన్నది. అట్టి కారణంగా వివిధ పథకాలలో నిధులు రాబట్టడం

దుర్లభం.

కనుక అట్టి పరిస్థితులలో నగర విస్తరణ చెందవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అందువలన శివారు గ్రామాలలో ఉన్న అనేక ఖాళీ స్థలాలు, లే-అవుట్ ఓపెన్ స్పేస్‌లు వగైరాలు నగరపాలక సంస్థకు జమపడి ఖాళీ స్థలాల కొరత తీరే వెసులుబాటు కలుగుతుంది. అంతేగాక శివారు గ్రామాలతో కలుపుకొని ప్రణాళికాబద్ధ అభివృద్ధిని అమలుచేసే అవకాశం ఏర్పడుతుంది.

అందువలన ది.**24-11-06**న కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు వారి ప్రతిపాదనపై సదరు ప్రతిపాదనను తిరస్కరిస్తూ తీర్మానించిన తీర్మానము నెం.**350**ను పునః పరిశీలించవలసినదిగా కోరుచూ సదరు ప్రతిపాదనలో పేర్కొనబడిన పెనమలూరు మండలములోని నాలుగు గ్రామములు అనగా కానూరు, యనమలకుదురు, తాడిగడప, పోరంకి మరియు విజయవాడ రూరల్ మండలమునకు చెందిన గ్రామములు అనగా నిడమానూరు, దొనెటికూర్, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, పాతపాడు, ఫిర్యాది నైనవరం, అంబాపురం, జక్కంపూడి, గొల్లపూడి మరియు నున్నలో కొంత భాగము మొత్తము కలిపి సుమారు **98.03** చ.కి.మీ.లు విస్తీర్ణము విలీనము చేయుటకుగాను సమర్పించిన ఆఫీసు ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.జి**2-13856/81**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**140**, తేది: **03-08-2007** మరియు
తీర్మానము నెం.**214**, తేది: **26-10-2007** లందు వాయిదా వేయడమైనది).

4/289- శ్రీ బి.యం.మోహనరావు, రిటైర్డు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ది.05-07-2007 గల కమీషనర్ గారికి వ్రాసిన అర్జీలో తాను తలుపు నెం.31-13-3, మాచవరం నందు నివాసము ఉంటున్నాననియూ తన ఇంటికి సమీపములో ఒక పాత పాడుబడి నిరుపయోగములో ఉన్న 75 చ.గ.లు భావి స్థలము కలదనియూ, కావున ఆపరిశుభ్ర వాతావరణములో నిరుపయోగముగా యున్న సదరు పై భావి స్థలమును కార్పోరేషన్ వారు ఇతర స్థలములను అమ్మిన పద్ధతిలో తనకు విక్రయించవలసినదిగా కోరియున్నారు.

సదరు స్థలము మాచవరం ఏరియా పోతినేని వారి వీధి నందు రెవిన్యూ వార్డు నెం.16, బ్లాక్ నెం.22, ఎన్.టి.ఎస్.నెం.27లో విస్తీర్ణం 86 చ.గ.లు అనియూ సర్వే రికార్డు ప్రకారము మునిసిపల్ పోరంబోకు నుయ్యి స్థలముగా నమోదు అయి వున్నదనియూ టౌన్ సర్వేయరు గారు ది.31-03-2006 గల వారి రిమార్కులలో తెలిపియున్నారు. ఇదే స్థలమును తనకు విక్రయించవలసినదిగా ప్రస్తుత దరఖాస్తుదారుని భార్య శ్రీమతి బి.కోటేశ్వరమ్మ గారు ఇదివరలో కూడా దరఖాస్తు చేసుకొనియున్నారు. కానీ వారి దరఖాస్తు పరిగణించబడలేదు. అప్పటి నుండి అనగా ది.19-01-2002 నుండి వారు సదరు స్థలము కేటాయింపు కోరుచూ దరఖాస్తు చేసుకొనుచూ వున్నారు.

అర్జీదారుని ప్రస్తుత అర్జీపై సదరు చర్చనీయ స్థలమును తనిఖీ చేయడమైనదనియూ సదరు స్థలము అర్జీదారుని ఇల్లు గల స్థలమునకు ఈశాన్య మూలన మాచవరం ఏరియా పోతినేని వారి వీధిలో యున్నదనియూ చుట్టూ ప్రహరీ గల సదరు స్థలములో మధ్యలో ఉపయోగములో లేని ఒక పెద్ద భావి ఉన్నదనియూ సదరు పాడుపడిన భావి వలన అపరిశుభ్ర వాతావరణము నెలకొని చుట్టు ప్రక్కల వారికి అసౌకర్యముగా ఉన్నదనియూ, సదరు స్థలము అర్జీదారుని స్థలమునకు చేర్చి వారికి ఉపయోగపడు విధముగా గలదు.

సదరు చర్చనీయ భావి స్థలము నగరపాలక సంస్థ వారికి గానీ, చుట్టు ప్రక్కల ప్రజలకు గానీ ఏ విధమైన ఉపయోగకరముగా లేనందున, సదరు స్థలమును అర్జీదారు తనకు అమ్మవలసినదిగా అనేకసార్లు విజ్ఞప్తులు చేస్తున్నందున, జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన రేటు ప్రకారము సదరు భావి స్థలమును అర్జీదారునికి విక్రయించు విషయములో తగు నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి2-10709/2002)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.216, తేది: 26-10-2007 నందు వాయిదా వేయడమైనది).

**5/290-** కౌన్సిల్ వారికి ఈ క్రింది ప్రతిపాదనను ప్రతిపాదించగా ది.**29-08-2006** తేది నెం.**203** గల తీర్మానములో భవిష్యత్తులో వీధుల పేర్లను పెట్టుటకు మార్గదర్శకములు (గైడ్ లైన్స్) ఖరారు చేయుటకు ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేసినందు వలన –

గౌరవ కార్పొరేటర్‌లు (**15**వ, **28**వ, **30**వ, **53**వ మరియు ఇతర వార్డులు) వారి వారి డివిజనులలో గల వీధులకు / రోడ్డులకు పేర్లు పెట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ / ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు స్పెషల్ కమిటీ వారి ముందుంచగా కమిటీ పరిశీలించి ప్రతిపాదనలు ఆమోదించుచూ తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించియున్నారు.

అయితే సదరు ప్రతిపాదనలలో పేర్లు పెట్టే వారి పూర్తి వివరములుగాని వారు ఆ ప్రాంతములలో చేసిన సేవలు, త్యాగములు మొదలగు వివరములను తెలిపి యుండలేదు.

మరియు నగరాభివృద్ధి విషయములపై ప్రైవేటు భాగస్వామ్యం అనే విషయము ఖరారు అయినందు వలన, భాగస్వామ్యం మరియు భాగస్వామ్యమునకు అనువైన అంశములను మరియు కేటగిరీలను ప్రకటించడమైనది. కాలనీలలోని రోడ్ల నామకరణ విషయములో కూడా ఎవరైతే రోడ్డు వేయుటకు పూర్తి ఖర్చు భరించుదురో ఆ రోడ్డుకు వారి పేరు పెట్టుటకు నిర్ణయించడమైనది.

పై దృష్ట్యా నగరములోని వీధులకు పేర్లు పెట్టు విషయములో పై మార్గదర్శకము (గైడ్ లైన్స్) ను ఖరారు చేసి భవిష్యత్తులో అనుసరించుటకు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ వారి ముందుంచగా, ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.**2/36**, ది.**6-10-07**లో గౌరవ కార్పొరేటర్లు అయిన **15**వ, **28**వ, **30**వ, **53**వ డివిజన్‌లలోని రోడ్డులకు పేర్లు పెట్టుటకు వచ్చిన ప్రతిపాదనలపై (ట్రాఫిక్, స్పోర్ట్సు) కమిటీ ఆమోదించిన వాటిని వెంటనే అమలుపర్చుటకు నిర్ణయిస్తూ భవిష్యత్తులో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయములో, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు పూర్తిగా భరించుటకు స్వచ్ఛందముగా ముందుకు వచ్చిన యెడల స్థానిక ప్రజా ప్రతినిధి మరియు ఆ ప్రాంత ప్రజలు అంగీకరించిన యెడల అట్టి వారికి ప్రాధాన్యత నిచ్చుటకు నిర్ణయిస్తూ తీర్మానించియున్నారు.

కావున ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తీర్మానించిన విధముగా భవిష్యత్తులో వీధి పేర్లు నామకరణం చేయునప్పుడు అనుసరించు విషయమై కార్పొరేషన్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-**44095/2006**).

**6/291-** శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, **45**వ వార్డు మెంబర్ గారు విజయవాడ నగరపాలక సంస్థ వారి జిమ్స్ నందు జిమ్ పరికరములు తక్కువగా వున్నందున చాలా మంది ప్రైయివేట్ జిమ్‌లకు వెళ్లుచున్నారని, సంబంధిత పరికరములు ఎక్కువగా ఉన్నట్లయితే కార్పొరేషన్ జిమ్‌లను అధికముగా వినియోగించుట వలన ఆదాయం కూడా ఎక్కువగా వచ్చునని తెల్పుచూ మరియు కార్పొరేషన్ నందు పనిచేయుచున్న వివిధ కోచ్‌ల యొక్క వేతనములు, స్వీపరుల వేతనములకన్నా చాలా తక్కువగా ఉన్నందున సదరు వేతనములను పెంచవలసినదిగా ప్రతిపాదించగా, కౌన్సిల్ వారి తీర్మానము నెం.**258**, తేది: **30-08-2006** నందు ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించి యున్నారు.

పై తీర్మానము ననుసరించి ఆఫీసు వారి రిమార్కులతో కమీషనర్ గారికి సమర్పించగా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) ఆధ్వర్యములో శిక్షణ పొంది, సర్టిఫికెట్ పొందిన కోచ్‌లకు వేతనము నెలకు రూ.**4,000/-**లు, మరియు ఇతర కోచ్‌లకు రూ.**3,000/-**లు చెల్లించుచున్నట్లు తెలియచేసియున్నారు. సదరు విషయమై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) వారి వేతనాల ప్రకారం మన కోచ్‌లకు కూడా చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు పంపడమైనది.

అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నందు నగరపాలక సంస్థకు చెందిన జిమ్‌లలో పరికరాలు రిపేర్లు చేయవలసినదిగాను అదనంగా అవసరమైన చోట నూతన పరికరాలను ఏర్పాటుచేసి, అందులో పనిచేయుచున్న కోచ్‌లకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) వారు వేతనాలు చెల్లించవలసినదిగా తీర్మానించడమైనది.

నగరపాలక సంస్థ వారి ఆధీనములో గల జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ మరియు స్టేడియంనందు పనిచేయు కోచ్‌లకు నగరపాలక సంస్థ వారే ప్రతి నెలా గౌరవ వేతనములు చెల్లించుచున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు వారు కోచ్‌లకు వేతనము చెల్లించుటకు వీలుపడదు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు అనునది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చు కేంద్రము మాత్రమే. కావున నగరపాలక సంస్థకు సంబంధించిన జిమ్స్, స్విమ్మింగ్ పూల్స్ మరియు స్టేడియంల యందు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సులో సర్టిఫికెట్ కోర్సులో ట్రైయినింగ్

పొందిన కోచ్‌లకు మరియు ఇతర కోచ్‌లకు కూడా నగరపాలక సంస్థ వారే గౌరవ వేతనములు చెల్లించవలసి యున్నందున మరియొకసారి కౌన్సిల్ వారి అనుమతికి సదరు కౌన్సిల్ నందు ఈ విషయమై సి.ఆర్.నెం.**114**, ది.**20-6-07**న ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

సదరు విషయమై ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారు చర్చించి నెం.**32/33**, ది.**25-6-07**న వాయిదా వేయడమైనది.

ది.**06-10-2007**న జరిగిన ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ నందు చర్చించి తీర్మానము నెం.**8/42**, ది.**06-10-07**న ప్రతిపాదనను ఆమోదించుచూ విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న వివిధ కోచ్‌ల యొక్క వేతనములను ఆఫీసు వారు సూచించిన విధముగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) నందు శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందిన కోచ్‌లకు వేతనము నెలకు రూ.**4,000/-**లు మరియు ఇతర కోచ్‌లకు రూ.**3,000/-**లు చొప్పున జనవరి, **2007** నుండి చెల్లించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

కావున నగరపాలక సంస్థ వారి జిమ్స్, స్టేడియంలు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) నందు శిక్షణ పొందిన కోచ్‌లకు వేతనము నెలకు రూ.**4,000/-**లు, ఇతర కోచ్‌లకు నెలకు రూ.**3,000/-**లు చొప్పున జనవరి, **2007** నుండి చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.డి.ఎస్-65048/06)**.

**7/292-** శ్రీమతి పి.యమ్.వసంత కుమారి, యస్.జి.టి., సి.హెచ్.యస్.పి.ఆర్. యం.సి. యు.పి. స్కూలు నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచూ తన అనారోగ్యము దృష్ట్యా మరియు కుటుంబ పరిస్థితుల దృష్ట్యా స్వచ్ఛంధముగా ది.**1-10-2007** నుండి పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. అందుపై ఈ ఆఫీసు వారు ది.**6-10-2007**న గల నోటీసులో మరియొకసారి ఆలోచించి, నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరగా, ది.**18-10-2007**వ తేదీలో గల ఆమె లేఖలో శ్రీమతి పి.యమ్. వసంత కుమారిగారు తాను స్వచ్ఛంధముగా పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనినాననియు, కనుక స్వచ్ఛంధ పదవీ విరమణ చేయవలసినదిగా తన లేఖలో కోరియున్నారు.

కనుక శ్రీమతి పి.యమ్.వసంత కుమారి గారిని స్వచ్ఛంధముగా ది.**01-10-2007** నుండి పదవీ విరమణ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందుంచటమైనది. **(ఆర్.సి.కె2-53763/07)**.

**8/293-** కౌన్సిల్ వారి తీర్మానము నెం.**522**, తేది: **6-1-07**ను చదవడమైనది.

డా॥ పి.వి.రమణ మూర్తి, మెస్సర్స్ ఆంధ్ర హాస్పిటల్స్ వారి తరపున ది.**15-11-06** అర్జీ నందు B.A.A.R.C ముంబాయి వారి సూచన మేరకు **400** చ.గ.ల స్థలము సదరు క్యాన్సర్ యూనిట్ స్థాపనకు సరిపోనందున మరియొక **300** చ.గ.ల స్థలమును యిప్పటికే ఎలాటు చేసిన స్థలమునకు ఆనుకొని ఉన్న ప్రదేశమును కేటాయించవలసినదిగా కోరడమైనది.

అందుపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.**522**, తేది: **6-1-2007** నందు క్యాన్సర్ నివారణ విభాగాన్ని ఏర్పాటు చేయుటకు మెస్సర్స్ ఆంధ్ర హాస్పిటల్స్ విజయవాడ వారికి మరో **300** చ.గ.లు ఎలాటు చేయుటకు అనుమతిస్తూ సదరు **300** చ.గ.లకు సాంవత్సరిక అద్దెగా రూ.**5** లక్షలుగా నిర్ణయిస్తూ **12** సంవత్సరములు లీజుకిచ్చుటకుగాను, లీజు కాలము పూర్తి అయిన పిదప సదరు కట్టడములతో సహా నగరపాలక సంస్థకు అప్పగించుటకు నిర్ణయిస్తూ తీర్మానించియున్నారు.

సదరు తీర్మానమును ప్రభుత్వము వారి అనుమతి కొరకు పంపగా ప్రభుత్వము వారు సదరు విషయము పరిశీలించిన పిదప సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు హాస్పిటల్ బ్లాకునకు దక్షిణ భాగములో యిది వరకు కేటాయించిన **400** చ.గ.ల స్థలమునకు ఆనుకొని ఉన్న మిగిలిన **300** చ.గ.ల స్థలమును మెస్సర్స్ ఆంధ్ర హాస్పిటల్స్ వారికి **12** సంవత్సరములకు రూ.**5** లక్షలుగా సాంవత్సరిక అద్దెగా చెల్లించు పద్ధతిపై మరియు సదరు క్యాన్సర్ యూనిట్ స్థాపనకు అవసరమైన భవన నిర్మాణములను వారి స్వంత ఖర్చులతో నిర్మించుకొని లీజు కాలము ముగిసిన పిదప నగరపాలక సంస్థకు అప్పగించే షరతుపై మరియు ప్రతి మూడు సంవత్సములకు సాంవత్సరిక అద్దెపై జి.ఓ.యం.యస్. ఆర్.టి. **535** ఎం.ఏ., తేది: **8-7-98** ప్రకారము **33 1/3 %** పెంచి లీజు కొనసాగించుటకు అనుమతిస్తూ ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ. యం.యస్. నెం.**810** ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్, ది.**13-11-07**ను కౌన్సిల్ వారికి రికార్డు నిమిత్తమై ఉంచడమైనది. **(ఆర్.సి.ఎ7-6460/2001)**.

**9/294**- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (టి.సి.2) డిపార్టుమెంట్ వారు జి.ఓ.యం.యస్. నెం.**864**, ది.**26-11-2007** నందు అన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లలో ఆస్థి పన్ను రివిజన్‌కు సంబంధించి సవరణ ఉత్తర్వులు జారీ చేయడమైనది. సదరు ఉత్తర్వుల యందు నివాసేతర భవనములకు ది.**30-9-2007** నాటికి అమలులో వున్న ఆస్థి పన్నుపై **50** శాతమునకు మించకుండా పన్ను పునర్వ్యవస్థీకరణ ది.**1-10-2007** నుండి అమలు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

కావున సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.ఎ**1-64638/2006**).

**10/295**- ది.**03-10-2007** తేదీ గల జి.ఓ.యం.యస్. నెం.**735** ఎం.ఏ., గల ప్రభుత్వ ఉత్తర్వులలో మున్సిపల్ / మున్సిపల్ కార్పొరేషన్స్ నుండి ఐలా వారికి బదలాయించిన అధికారములపై జరిగిన సమీక్ష ప్రకారము జారీ చేసిన ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎ**12-1513/05**).

**11/296**- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.**256**, ది.**17-10-2007** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ **24.492%** నుండి **30.144%** వరకు పెంచుతూ, అరియర్స్ ది.**7-10-2007** నుండి ది.**31-10-2007** వరకు అక్టోబరు, **2007** పింఛనుతోపాటు నవంబరు నెలలో చెల్లించ వలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ(పి) నెం.**256**, ది.**17-10-2007** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి**11-16603/06**).

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

12/297- శ్రీ స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి జ్ఞాపకార్థం ఆయన యొక్క కాంశ్య విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేయుటకు అగు ఖర్చు మొత్తాన్ని భరించుటకు శ్రీ స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఛారిటబుల్ ట్రస్ట్ వారు ముందుకు వచ్చి ఆమోదం తెలిపియున్నారు. కావున తమరు దానికి సరిపడు స్థలాన్ని కనకదుర్గమ్మ వారధి దగ్గర గల సర్కిల్ నందు మంజూరు చేయవల్సిందిగా కోరుచూ ప్రతిపాదించటమైనది.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.255, తేది: 27-10-2007 నందు వాయిదా వేయడమైనది).

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, **53**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**13/298**-నగరంలో నివాసముంటున్న అనేక మందికి ఓట్లు లేకపోవడం, గుర్తింపు కార్డులు లేకపోవడం వలన అనేక పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కనుక నగరంలో నివసిస్తూ ఓటు లేని వారందరికీ ఏరియాల వారీగా ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటుచేసి, గుర్తింపు కార్డులను మంజూరు చేయగలందులకు సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, **20**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**14/299**- **20**వ డివిజన్, అరండల్‌పేట, అన్నదాన సమాజము రోడ్డు నందు నిర్మాణము జరుగుచున్న మున్సిపల్ కార్పోరేషన్ ఉర్దూ హైస్కూలుకి మన మాజీ రాష్ట్రపతి Awwal Phakir Jainulabudeen – Abdul Kalam (A.P.J. Abdul Kalam) గారి పేరున నామకరణము చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, **50**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**15/300**- **50**వ డివిజన్ పరిసర ప్రాంతములలో నివసించే మహిళలు ఉదయం గం.**4.00**ల నుండి గం.**6.00**ల వరకు యోగ మరియు ధ్యానము చేసుకొనుటకు స్థానికముగా గల వి.ఎల్.దత్తు అప్పర్ ప్రైమరీ స్కూలు నందు గల సర్వ శిక్ష అభియాన్ గదిని ఉపయోగించుకొనుటకు కనీస రుసుముతో అనుమతి కొరకు ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

16/301- రామలింగేశ్వర నగర్ స్మశానమును గ్రీనరిగా డెవలప్ చేసి శవదహనం చేసుకున్న వారి బంధువులకు రశీదు యిచ్చే ఏర్పాటు చేయునట్లు తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

17/302- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పురపాలక శాఖ, రాష్ట్రంలో పురపాలక సంఘ చట్టం, 1965, 1955 హైదరాబాదు నగరపాలక సంస్థ చట్టాల స్థానంలో ఏకీకృత మునిసిపల్ చట్టము (United Municipal Law) ను ప్రవేశపెట్టాలని, అందుకు అవసరమైన ప్రాథమిక ప్రతిపాదనలను ది.08-10-2007న హైదరాబాద్‌లో వారు నిర్వహించిన వర్క్ షాప్‌లో ప్రవేశపెట్టారు. అందులో చిరకాలంగా రాష్ట్రంలో కోరుతున్న మేయర్ ఇన్ కౌన్సిల్ విధానాన్ని ఆమోదించలేదు. భిన్నంగా కొన్ని నూతన నిబంధనలను ప్రతిపాదించింది.

ముఖ్యంగా మేయర్లకు అధికారాలను కల్పించాలని, కమీషనర్లకున్న అధిక అధికారాలను తగ్గించాలని కోరుతున్నాం. ఏకీకృత మన్సిపల్ చట్ట రూపకల్పనను వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన "చర్చా పత్రం"లో (Discussion Paper) యీ రెండు ప్రధాన హంశాలపై ఏ స్పష్టత లేదు.

1. మేయరుకు ఏ అధికారాలు కలగచేయాలో సాధికార స్థాయీ సంఘం నిర్ణయిస్తుందని అందులో పేర్కొన్నారు. మేయరు స్థాయి కంటే దిగువ స్థాయి గల స్థాయీ సంఘం, మేయరుకు ఏ అధికారాలుండాలో నిర్ణయించటం మిక్కిలి శోచనీయం. అసంబద్ధం. మేయర్లకు కల్పించవలసిన అధికారాలు, బాధ్యతలు ప్రభుత్వమే చట్టంలోనే పొందు పరచాలే తప్ప దిగువ సంఘాలు కావు. ఈ ఆలోచన ఏ మాత్రం సరైంది కాదు.
2. కమీషనర్ల అధికారాలు గురించి చెప్తూ అవి చట్టంలో పలుచోట్ల ప్రస్థావించబడినందున, నిర్ధిష్టంగా యీ చర్చా పత్రంలో పేర్కొనలేదని చెప్పింది. అత్యధిక అధికారాలతో వారు ఏక పక్షంగా, పరిపాలన చేస్తున్నారని మనం ఆక్షేపించుతుండగా, వారికి ఏ ఏ అధికారాలు యిస్తున్నారో తెలియచేప్పకుండా, గోప్యంగా వుంచటంలో కారణం ఏమిటో అర్ధంకాదు. ముఖ్యమైన వాటిని వెల్లడించటానికి ఏ యిబ్బంది లేదు.

స్థానిక స్వపరిపాలనను ముఖ్యమైన యీ రెండు హంశాలపై ప్రభుత్వ ఆలోచనలు పూర్తిగా అసంతృప్తికరంగాను, లోపభూయిష్టంగా వున్నందున వాటిని తిరస్కరిస్తున్నాం. పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో అమలు జరుగుతున్న "మేయర్ ఇన్ కౌన్సిల్" విధానం అత్యున్నత ప్రజాస్వామ్యయుతమైనది. ఆ విధానాన్ని మన రాష్ట్రంలో అమలు జరపాలని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇందుకు అనుగుణ్యంగా, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నాం. అందులో భాగంగా రాష్ట్రంలోని మేయర్లు, చైర్‌పర్సన్స్ అందరితో కూడిన సదస్సును నిర్వహించి, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను, అభ్యంతరాలను సూచనలను స్వీకరించాలి. అనుభవజ్ఞులైన, ఆశక్తిగల మాజీ మేయర్ల, చైర్‌పర్సన్స్‌లను కూడా యీ సదస్సుకు ఆహ్వానించాలి. 74వ రాజ్యాంగ సవరణ చట్ట స్పూర్తిని, ఆదేశాలను పరిపాలనా వికేంద్రీకరణపై కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిపాలనా సంస్కరణల కమీషన్ సిఫార్సులను ది.05-11-2007న విజయవాడలో జరిగిన రాష్ట్ర మేయర్ల మండలి తీర్మానాలను దృష్టిలో వుంచుకొని తుది నిర్ణయం చేయాలి.

ఏకీకృత మునిసిపల్ చట్టం పేరుకు బదులుగా, ఆంధ్రప్రదేశ్ పురపాలక, నగరపాలక సంస్థల చట్టంగా దీనికి నామకరణం వుండాలని, ఈ చట్టం తెలుగు బాషలోనే రచించబడాలని విజయవాడ నగరపాలక సంస్థ తీర్మానించుతుంది.

ఈ తీర్మాన కాపీలను రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, రాష్ట్రంలో అందరు మునిసిపల్ ఛైర్‌పర్సన్స్‌కు, మేయర్లకు వెంటనే పంపించాలని కోరడమయింది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

18/303- నగరంలో గ్యాస్ కనక్షన్ లేని పేదలందరికీ దీపం పథకం అమలు చెయ్యాలని కోరుతూ అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

19/304- కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ మొదటి అంతస్థులో 2004 మార్చిలో కొంత మందికి వేలం ద్వారా గుడ్‌విల్, సెక్యూరిటీ డిపాజిట్ కట్టించుకొని షాపులు కేటాయించడం జరిగినది. ఆ నాటి నుండి నేటి వరకు సదరు షాపులను బాగుచేసి, సదుపాయాలు కలుగచేసి, పాట పాడిన లబ్దిదారులకు అందచేయవలసివుండగా ఇంత వరకు వారికి షాపులు handed over చేయలేదు. కావున అటువంటి వారు సదరు షాపులను వద్దనుకున్నచో వారు కట్టిన మొత్తాన్ని తిరిగి ఇచ్చి వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

20/305- విజయవాడ నగరములో నగరపాలక సంస్థ ఆధ్వర్యములో అనాధ వీధి బాలల సంరక్షణకు వారి సంక్షేమము కొరకు 1997 ఆగష్టు 14న ''ఫోరం ఫూర్ చైల్డ్ రైట్స్'' అను సంస్థను నెలకొల్పి దానికి నగరపాలక సంస్థ మేయరు గారు శాశ్వత అధ్యక్షులు, కమీషనర్ గారు ఒక ఉపాధ్యక్షులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, కార్మిక శాఖ సహాయ కమీషనర్, ఇతర ఆ రంగములో కృషి చేస్తున్న సేవా సంస్థలు, ఇతర పెద్దల భాగస్వామ్యము తో గత పది సంవత్సరములుగా నిర్విరామ కృషి చేస్తుంది.

ఆ సంస్థ ఈ నెల (నవంబరు) నుండి దశమ వార్షికోత్సవాలను నగరములోనే గాక జిల్లాలో ఇతర ప్రాంతములలోను నిర్వహించి వీధి బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను మరింత కట్టుదిట్టం చేయుటకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇది వ్యయ ప్రయాసాలతో కూడినదైనది. గనుక ఈ సంవత్సరము ఈ సంస్థకు ప్రత్యేక గ్రాంటుగా రూ.2,00,000/-లను ఇకనుండి ప్రతి సంవత్సరము రూ.1,00,000/-లు ఇచ్చి ప్రోత్సహించుటకు, ప్రతి సంవత్సరము సేవా సంస్థలలోని వీధి బాల బాలికలందరికీ యధా విధిగా రెండు జతల దుస్తులు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది (2007-2008 వార్షిక బడ్జెట్‌లో ఈ పద్దు క్రింద రూ.5.00 లక్షలు కేటాయించబడినది).

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

21/306- విజయవాడ నగరములో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి మరియు తరలిపోకుండా సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి, 41వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

22/307- 41వ డివిజన్ నందు గల కొత్తా సుబ్బారావు ఎలిమెంటరీ స్కూలు నిర్మించి 50 సంవత్సరములు కావడం వలన కూలిపోవుటకు సిద్దముగా ఉన్నది. విద్యార్థుల రక్షణ దృష్ట్యా నూతన భవనమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

23/308- ఆర్.సి.హెచ్. సెంటర్ల కాంట్రాక్ట్ కాల పరిమితి ముగిస్తున్నందున 2008-జనవరి 1వ తేదీ నుండి 22 వైద్య కేంద్రాలను నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించాలని అందుకగు వ్యయం నగరపాలక సంస్థకు చెందిన సాధారణ నిధుల నుండి కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

24/309- 58వ డివిజన్ పాత రాజీవ్ నగర్ ప్లాట్ నెం.41 యింటి ఎదురుగా వున్న పార్కు స్థలంలో విపరీతంగా పిచ్చి చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి దోమల నిలయంగా మారి, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు.

కావున ఆ స్థలం ఆక్రమణలు కూడా జరగకుండాను మరియు స్థానిక ప్రజలకు ఇబ్బందుల నివారణకు ఆ పార్కు స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి గేటు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**25/310–** **58**వ డివిజన్ రాజీవ్ నగర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు లేడీ డాక్టర్ లేక గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున లేడీ డాక్టర్‌ను నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**26/311–58**వ డివిజన్ సుందరయ్య నగర్ డోర్ నెం.**77–145–12** D నుండి ఆ వీధి చివర వరకు కరెంట్ స్థంభాలు, లేట్లు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున **3** స్థంభాలు, వైర్లు ఏర్పాటుచేసి లైట్లు బిగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> **:–**

**27/312–** విజయవాడ నగరములోని రాజీవ్ గాంధీ పార్కు దగ్గరలో గల రైల్వే బ్రిడ్జి క్రింద ప్లాట్‌ఫామ్ లేకపోవుట వలన బ్రిడ్జి క్రింద నుండి ప్రయాణించే పాదచారులు మరియు ద్విచక్ర వాహనదారుల మీద రైలులో ప్రయాణించే ప్రయాణికులు విసర్జించిన అనేక రకములైన వ్యర్థాలు ప్రజల మీద పడుచున్నందున, సదరు రైల్వే బ్రిడ్జికి ఫ్లాట్‌ఫామ్ నిర్మించి ప్రజలకు అసౌకర్యాలు కలుగకుండా దక్షిణ మధ్య రైల్వే వారికి తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**28/313–** ఇటీవల ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశాల ప్రకారం విజయవాడ నగరములో ఓటర్ల నమోదు ప్రక్రియ నిర్వహించినారు. ఓట్ల నమోదు ప్రక్రియ కొరకు నిర్దేశించిన సమయం చాలా తక్కువ వుండి నమోదు చాలా తక్కువ జరిగినది. ముఖ్యంగా **14**వ డివిజన్‌లో ఎక్కువ మంది మోటారు రంగమైన రవాణా కార్మికులు అగుటచేత వారు డ్యూటీ నిమిత్తం (విధి నిర్వహణ) **20** నుంచి నెల రోజులు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసివచ్చుచున్నందున సదరు ఓటర్లు తమ ఓట్లు నమోదు చేయలేకపోయినారు మరియు ఓటర్ల నమోదు కొరకు పాస్ పోర్టు ఫొటోలు కూడా ఉండవలెననే నిబంధన విధించినందు వలన బీద ప్రజలు మరియు వృద్ధులు, వికలాంగులు ఫొటోల ఖర్చు భరించలేక ఆశక్తిని కనపరచనందున, ఓట్ల నమోదు ప్రక్రియ సమయం పెంచే విధముగాను మరియు ఫొటోలు కూడా ఎలక్షన్ కమీషన్ వారు తీసే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా విజయవాడ కౌన్సిల్ ద్వారా ఎలక్షన్ కమీషన్ వారికి తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ అబ్దుల్ ఖాదర్, **27**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> **:–**

**29/314–** **27**వ డివిజన్‌లోని క్రాంబే రోడ్డు మొదట్లో ట్రాఫిక్‌నకు ఎటువంటి అంతరాయము కలుగకుండా స్థానిక ప్రజల సలహా, సంప్రదింపులతో మాజీ ప్రధాని కీ॥ శే॥ శ్రీ ''రాజీవ్ గాంధీ'' గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ వారు ముందుకు వచ్చినారు. విగ్రహాన్ని నెలకొల్పుటకు అనుమతి కోరుతూ ప్రతిపాదించటమైనది.

**30/315–** **27**వ డివిజన్‌లోని క్రాంబే (CROMBWAY) రోడ్డుగా పిలువబడుతున్న రోడ్డుకు మాజీ కౌన్సిలర్, విజయవాడ మాజీ మున్సిపల్ ఛైర్మన్ యస్.యం.ఏ., ఖుద్దూస్ ( KHUDDUS ) గారి రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కోరాడ రామ్మోహన రావు , 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**31/316-** 24వ డివిజన్ ఈ క్రింది ప్రాంతములలో కరెంటు స్థంభాలు, లైట్లు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు :

1) కొలికి తిరుపతయ్య యింటి వద్ద మలేరియా హాస్పిటల్ రోడ్డు నందు ఒక కరెంటు స్థంభం + లైటు ఏర్పాటు చేయవలెను.

2) ఆరెళ్ళ కనకా రావు యింటి వద్ద ఆనంద్ భవన్ రోడ్డు నందు కరెంటు స్థంభం + లైటు ఏర్పాటు చేయవలెను.

పై తెల్పిన ప్రాంతాలలో 2 స్థంభాలు + 2 లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

దీ.28-12-2007 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

32/317- కేంద్ర ప్రభుత్వ మరియు ఐక్యరాజ్య సమితి అభివృద్ధి ప్రోగ్రామ్ ద్వారా ''పట్టణ భూకంప ప్రమాద నివారణ ప్రాజెక్టు'' (2002-2007), 2003వ సం.ము నుండి అమలులో వున్నది. ఈ పథకము 5 లక్షల పైబడిన జనాభా కలిగి భూకంపములు వచ్చు అవకాశములను చూపు భారత దేశ పటము నందలి జోన్-3, 4 మరియు 5 నందు వచ్చు నగరముల యందు అమలు చేయబడుచున్నది. విజయవాడ నగరము జోన్-3 నందు పడుట వలన, పథకము అమలులో గల 38 నగరములలో ఒకటిగా కలదు.

భూకంపములు వలన ప్రత్యక్షముగా ఏ విధమైన హానీ జరుగనప్పటికీ దాని ప్రభావము భవనముల మీద పడుట వలన దృఢత్వము మరియు స్థిరత్వము లేని భవనములు కూలి ప్రాణ,ఆస్థి నష్టములు జరుగుచుండును. దీని నివారణార్థము సురక్షితమైన భవన నిర్మాణముల నిమిత్తము డిజైన్‌లలో తగు జాగ్రత్తలు తీసుకొనుటకుగాను కొన్ని భూకంప నివారణా చర్యలు తీసుకొనవలసియున్నది. అందులకుగాను భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు సురక్షిత భవన నిర్మాణములకు తగు సూచనలు తయారు చేయుటకుగాను సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసియున్నారు. ఈ కమిటీ వారు పలు సమావేశములు నిర్వహించి ప్రస్తుతము అమలులో గల బైలాలను సవరించుటకు మరియు క్రొత్త నిబంధనలను పొందుపరచుటకు సిఫార్సులు చేసియున్నారు. మన విజయవాడ నగరము జోన్-3 నందు రిచ్టర్ స్కేలుపై 5.5 నుండి 6.9 మ్యాగ్నిట్యూడ్‌తో ఉన్నందున భూకంప ప్రమాదాలకు అతీతముగా సురక్షిత భవన నిర్మాణములు చేపట్టవలెనన్న కొన్ని చేర్పులను ప్రస్తుత నిబంధనలకు చేయవలసియున్నది. ఇప్పటికే దేశములోని కొన్ని నగరముల యందు ఈ విధమైన సవరణలు చేయబడినవి.

యు.ఎన్.డి.పి., భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ (కమీషనర్ ఆఫ్ డిసాస్టర్ మేనేజ్‌మెంట్) వారి సూచనలు మేరకు ది.27-07-2007న విజయవాడ నగరము నందు టెక్నో లీగల్ రిజిమ్ సబ్-కమిటీ సమావేశము నిర్వహించబడినది. అందు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, విజయవాడ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ ఇంజనీరింగ్ కళాశాలల యందలి సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు మరియు యు.ఎన్.డి.పి. ప్రాజెక్టు తరపున సాంకేతిక నిపుణులు హాజరై ప్రస్తుతము అమలులో గల నిబంధనలకు కొన్ని చేర్పులు సూచించినారు. (జతపరచబడినది). భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు భవన నిర్మాణ నిబంధనలలో (బైలా లలో) చేర్చుటకు సిఫార్సు చేయబడిన విషయములు :

1) భూకంప ప్రమాద నివారణ, తుఫాను ప్రమాద నివారణ, సాధారణ భవన రక్షణ చర్యలు నిమిత్తము బి.ఐ.ఎస్. కోడ్ పాటించవలయును.

2) స్ట్రక్చరల్ డిజైన్స్ ఆధారముగా నివేదికలు తయారు చేయవలయును.
3) స్ట్రక్చరల్ డిజైన్స్‌ను పునర్ సమీక్ష జరుపవలయును.

4) స్ట్రక్చరల్ డిజైన్స్ తనిఖీ చేయుటకు మరియు సరియైన ఫలితాలు సాధించుటకుగాను –

- స్ట్రక్చరల్ డిజైన్స్ సేఫ్టీ సర్టిఫికెట్ పొందవలయును.
- నిర్మాణ సమయము నందు తగు జాగ్రత్తలు పాటించవలయును.
- క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు మరియు సర్టిఫికెట్ పొందుట.
- తక్కువ ఖర్చు గల గృహ నిర్మాణములకు స్ట్రక్చరల్ అవసరాలు.
- నిర్మాణ సమయము నందు తనిఖీలు నిర్వహించి పూర్తి అయిన పిదప ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ మంజూరు చేయుట.

5) ప్రకృతిపరమైన ప్రమాదాలు సంభవించు అవకాశము గల ప్రాంతములలో తీసుకొనవలసిన పరిరక్షణ చర్యలు.

6) ప్రొఫెషనల్స్ అనగా, స్ట్రక్చరల్ ఇంజనీర్స్, ఆర్కిటెక్ట్స్, బిల్డర్స్ మొదలగు వారు తగు ఫీజు మరియు డిపాజిట్ చెల్లించి నమోదు చేసుకొనవలసిన అవసరము కలదు.

కాగా రాష్ట్ర ప్రభుత్వము వారు ఇటీవలన మన నగరము నందు భవన నిర్మాణ అనుమతులు పొందుటకు పాటించవలసిన నియమ నిబంధనలను జి.ఓ. నెం.678, ది.7-9-2007నందు మార్పులు చేసియున్నారు. సదరు ఉత్తర్వులలో 10 మీ. ఎత్తు దాటి నిర్మించదలచిన భవనముల యందు తీసుకొన వలసిన చర్యలను రూల్ 7.2 (ఎ) ii నందు ప్రత్యేకముగా పొందుపరచినారు. అందలి అంశములుపై సబ్-కమిటీ వారిచే సిఫార్సు చేయబడిన అంశములలో చాలా వరకు సరిపోవుచున్నవి. కానీ పూర్తి స్థాయిలో అమలు జరుపవలెనన్న మరియు న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా ఉండుటకుగాను చట్టములో అనగా ''హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము''లోని భవన నిర్మాణ నిబంధనలు (బైలాలు) మార్పు చేయవలసియున్నది.

కావున పై ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు తగు నిర్ణయము నిమిత్తము ఉంచడమైనది. (పి.ఎం.యు.-టిపి/75160/07).

33/318- అధ్యక్షులు శ్రీ వంగవీటి రాధా - రంగా విగ్రహ నిర్మాణ కమిటీ వారు కృష్ణలంక ఫైర్ స్టేషన్ వద్ద, నేషనల్ హైవే ప్రక్కన రెండు బ్రిడ్జిల మధ్య (లేటు) శ్రీ వంగవీటి రాధా గారి విగ్రహం ఏర్పాటుకు అనుమతించ వలసినదిగా దరఖాస్తు చేసుకొని వున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు స్థలము నేషనల్ హైవే ప్రక్కన, నగరపాలక సంస్థ ఆధీనంలో వున్న కాలువ గట్టు పోరంబోకు స్థలము అయి వున్నది. సదరు రెండు బ్రిడ్జిల మధ్య మహాత్మా గాంధీ రోడ్డు వైపున (లేటు) శ్రీ వంగవీటి మోహన రంగారావు, ఎక్స్-ఎం.ఎల్.ఏ., గారి విగ్రహం వున్నది. సదరు రెండు బ్రిడ్జిల మధ్యన నేషనల్ హైవే వైపున (లేటు) శ్రీ వంగవీటి రాధా గారి విగ్రహం ఏర్పాటుకు అనుమతి కొరకు కోరివున్నారు.

ప్రభుత్వం వారు జి.ఓ.ఎం.ఎస్. నెం.55 (R&B), ది.8-04-2003న గల ప్రభుత్వ ఉత్తర్వులలో విగ్రహాల ఏర్పాటుకు కొని గైడ్‌లైన్స్ జారీచేసి వున్నారు. సదరు గైడ్‌లైన్స్ ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), CEO, Local Municipal Body, సూపరింటెండింగ్ ఇంజనీర్ (AP Transco), మొదలయిన సభ్యులతో గల కమిటీ సిఫార్సులతో (ప్లాను ఆమోదంతో) ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి అనుమతి మంజూరు చేయబడును.

కావున కృష్ణలంక ఫైర్ స్టేషన్ వద్ద వున్న రెండు బ్రిడ్జిల మధ్యన నేషనల్ హైవే వైపున (లేటు) శ్రీ వంగవీటి రాధా గారి విగ్రహం ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్. నెం.55, ది.8-4-03 ప్రకారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ మరియు ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి ఏర్పాటు చేయుటకు కార్పోరేషన్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-94145/2007).

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీమతి నల్లూరు ఉషారాణి, 8వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

34/319- 8వ డివిజన్ పటమట ఆర్టీసీ కాలనీ సాయిబాబా గుడి రోడ్డులో క్రొత్తగా నిర్మించుచున్న పార్కునకు కంట్రిబ్యూషన్‌గా 50 వేల రూపాయలు శ్రీ వడ్డే వెంకటేశ్వర రావు గారి కుమారుడు శ్రీ వడ్డే కిషోర్ గారు నరపాలక సంస్థకు చెల్లించి 2 నెలలు గడచియున్నది. సదరు పార్కునకు రూ.50,000/-లు కాకుండా పార్కునకు కరెంటు కనెక్షన్ కూడా స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసియున్నారు. కావున సదరు పార్కునకు వెంటనే నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

35/320- నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకుగాను తగు చర్యలు గైకొనాలని కమీషనర్‌ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

36/321- నగరపాలక సంస్థకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి రావలసిన బకాయిలు రాబట్టటానికి తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

37/322- మున్సిపాలిటీలను, నగరపాలక సంస్థలకు కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత చట్టం తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది. అందులో రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వలన ఎన్నికైన కౌన్సిళ్ళకు వివిధ రకాల పన్నులు, ఛార్జీలు, నిర్ణయించే అధికారం కౌన్సిల్‌కి లేకుండా రెగ్యులేటరీ కమీషన్‌కు దఖలాపరచబడుతుంది. ప్రస్తుతం కౌన్సిళ్ళకు ఉన్న అధికారాలను హరించే రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అదే విధంగా మౌళిక సదుపాయాలు కల్పనలో ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రైవేటీకరణకు అవకాశం కల్పించే ప్రతిపాదనలను పొందుపరచరాదని, మేయర్-ఇన్-కౌన్సిల్ విధానాన్ని కొత్త చట్టంలో పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

38/323- విజయవాడ నగరపాలక సంస్థలో నమోదు చేయబడిన డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలకు అన్నింటికి వెంటనే పావలా వడ్డీకి లింకేజీ లోను సౌకర్యాలు కల్పించుటకు తక్షణమే తగు చర్య చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

39/324- విజయవాడ నగరం నుండి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరలిపోకుండా నగరంలోనే ఏర్పాటు చేసే విధంగా తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

40/325- నగర వ్యాప్తంగా యస్.జె.యస్.ఆర్.వై., ఋణం నిమిత్తం దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తుదారుల్లో అర్హులైన వారందరికీ ఋణం మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

41/326- నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ప్రకారం జీతాలు పొందే ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

42/327- నగరపాలక సంస్థలో పనిచేస్తున్న డ్వాక్రా, సి.ఎం.ఇ.వై., వర్కర్లకు కనీస వేతన జి.ఓ. అమలుపర్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**43/328–** నగరపాలక సంస్థలో పనిచేస్తున్న డ్వాక్రా సి.ఎం.ఇ.వై., వర్కర్లకు అమలుపరుస్తున్న ఐరిష్ విధానాన్ని **4** పూటలు కాకుండా రెండు పూటలు అమలు జరిపేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

...

**44/329-** విజయవాడ నగరపాలక సంస్థ, లెటర్ నెం.3719/2002, ఎఫ్-3, తేది: 30-07-2003 ప్రకారము ఆర్.సి.హెచ్. పథకము రెండు సంవత్సరములకు మాత్రమే అనుమతి కలదు. కార్పోరేషన్ వారే కంటిన్యూ చేసుకొనుటకు అంగీకారమును తెలియజేసిన పిదప సదరు గ్రాంటులను కమీషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అండ్ ఇ.ఓ. సెక్రటరీ టు గవర్నమెంట్, హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంట్, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, హైదరాబాద్ వారు పంపించియున్నారు.

పేద, బడుగు అల్పాదాయ వర్గాల వారి ఏరియాలలో ఈ ఆర్.సి.హెచ్. సెంటర్లను నెలకొల్పడం వలన ఈ ఆరోగ్య కేంద్రములు వారికి ఎంతగానో ఉపయోగపడుచున్నందున గౌరవనీయులైన ఎం.యల్.ఏలు, ఎం.పి.లు మరియు కార్పోరేటర్లు ఈ పథకము యెడల ఎంతో ఆశక్తిని కనపర్చుచున్నారు.

ఆర్.సి.హెచ్.2 పథకము క్రింద 5 ఆరోగ్య కేంద్రములను మార్చి, 2010వ సం.ము వరకు మాత్రమే ప్రభుత్వము వారి అనుమతి కలదని, ఆ తదుపరి కార్పోరేషన్ వారే కంటిన్యూ చేసుకొనుటకు అంగీకారమును తెలియజేసిన పిదప మాత్రమే గ్రాంట్లు పంపబడునని తెలియజేసినారు. కావున, మార్చి, 2010వ సం.ము నుండి వీటిని కంటిన్యూ చేయుట కొరకు మరియు జనవరి, 2008వ సం.ము నుండి 17 ఆర్.సి.హెచ్. సెంటర్లను వి.యం.సి. ఖర్చుపై కొనసాగించుటకు మరియు జనరల్ ఫండు నుండి జీతము చెల్లించుటకు తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-11964/2000) సదరు ఖర్చు షుమారు సంవత్సరమునకు రూ.51,80,000/-లు.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.28-12-2007 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి మల్లిక బేగం,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి అన్నే ప్రసన్న,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
11. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
12. శ్రీమతి కోగంటి విమలకుమారి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
15. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
16. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
17. శ్రీమతి కాజా సరోజ
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
20. శ్రీ కాశీనాధ్ దోనేపూడి
21. శ్రీ కోరాడ రామ్మోహన రావు
22. శ్రీ బుద్దా జగన్నాధం
23. శ్రీ యలకల చలపతి రావు
24. శ్రీ ఖాదర్
25. శ్రీ పత్తి నాగేశ్వర రావు
26. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
27. శ్రీ తాజ్‌నోత్ దాసు
28. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
29. శ్రీమతి సుఖమంచి శైలజ
30. శ్రీమతి చిలకా సలోమి
31. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
32. శ్రీ బోయి సత్యబాబు
33. శ్రీ మహదేవు అప్పాజీరావు
34. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
35. శ్రీ కునుకు రాజశేఖర్
36. శ్రీమతి వీరమాచినేని లలిత
37. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
38. శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి
39. శ్రీ సామంతపూడి నరసరాజు
40. శ్రీ మీసాల రాజేశ్వర రావు
41. శ్రీ దోనేపూడి శంకర్
42. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
43. శ్రీ ఎరుబోతు రమణారావు
44. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
45. శ్రీ గోగుల రమణారావు
46. శ్రీ చిగురుపాటి బాబూరావు
47. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
48. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
49. శ్రీమతి మురిపాల సత్యవతి
50. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u>:-

1. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
   పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.
2. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ), ఎం.ఎల్.ఏ.,
   కంకిపాడు నియోజక వర్గ శాసన సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

1. శ్రీ కోరాడ విజయ కుమార్
2. శ్రీమతి కడియం చారమ్మ
3. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు

<u>సంతాప తీర్మానములు</u> :-

1) మాజీ కార్పోరేటర్‌గా మరియు మాజీ కో-ఆప్షన్ సభ్యురాలుగా సేవలందించిన శ్రీమతి బుర్రి సమాధానం గారు ది.08-12-2007న స్వర్గస్థులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

2) స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు ఖమ్మం జిల్లాలో మూడుసార్లు పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికై విశేష సేవలందించిన మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ గారు ది.13-12-2007న విజయవాడలో స్వర్గస్థులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

3) మాజీ కార్పోరేటర్ శ్రీమతి నారింఢి లక్ష్మి గారు ది.20-12-2007న స్వర్గస్థులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

4) పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి బెనజీర్ బుట్టో ది.27-12-2007న హత్య గావింపబడినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

5) ఐదుసార్లు యం.ఎల్.ఏ.,గా ఎన్నికై ప్రజలకు సేవ చేసిన మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత ఖైరతాబాద్ శాసన సభ్యులు శ్రీ పి.జనార్ధన రెడ్డి గారు కాంగ్రెస్ సంస్థాపక దినోత్సవమునాడు అనగా ది.28-12-2007న గుండెపోటుతో మరణించినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

1/286 – ధృవపర్చడమైనది.

2/287 – ప్రశ్నలు – జవాబులు

3/288 – నగర శివార్లలోని పంచాయితీల విలీనమునకు సూత్రప్రాయంగా ఆమోదించుచూ, ప్రస్తుత పంచాయితీల కాల పరిమితి ముగిసిన పిదప పూర్తి స్థాయిలో విలీనం చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

పై ప్రతిపాదిత తీర్మానమునకు శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారు సి.పి.ఐ.(యం) పార్టీ తరపున ఈ క్రింది అభిప్రాయాన్ని రికార్డు చేయవలసినదిగా కోరినారు : ''సదరు పంచాయితీలలో ఎన్నికైన సంస్థలు మరియు గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా విలీనం జరపాలి''.

పై ప్రతిపాదిత తీర్మానముపై సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేసినారు.

4/289 – అర్జీదారుని యొక్క అర్జీని తిరస్కరించడమైనది.

5/290 – ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివశించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్‌వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

6/291 – జనవరి, 2008వ సంవత్సరము నుండి ఆఫీసు వారు సూచించిన గౌరవ వేతనాలు అమలుపర్చవలసినదిగా తీర్మానించడమైనది.

7/292 – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

8/293 – రికార్డు చేయడమైనది.

9/294 – రికార్డు చేయడమైనది.

10/295– రికార్డు చేయడమైనది.

11/296– రికార్డు చేయడమైనది.

12/297– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

13/298 – ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకొని వెళ్లి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

14/299 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

15/300– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

16/301 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

17/302– చట్టాలు రూపుదిద్దేటప్పుడు మేయర్లను, ఛైర్‌పర్సన్స్‌ను సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరించి చట్టము రూపొందించవలసినదిగా కోరుతూ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వున్న యెడల దానికి స్వస్తిపలకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

18/303– ప్రతిపాదన ఆమోదించడమైనది.

19/304– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

20/305– వాయిదా వేయడమైనది.

21/306– నగర ప్రజలకు అందుబాటులో వుండే విధంగా విజయవాడ నగరములో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

22/307– ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

23/308– ప్రతిపాదన ఆమోదించడమైనది.

24/309 –ప్రతిపాదన ఆమోదించడమైనది.

25/310– ప్రతిపాదన ఆమోదించడమైనది.

26/311– ప్రతిపాదన ఆమోదించడమైనది.

27/312– పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై వ్యర్థ పదార్థాలు పడకుండా తగు చర్యలు తీసుకొనుటకు దక్షిణ మధ్య రైల్వే వారి దృష్టికి తీసుకొని వెళ్ళవలసినదిగా తీర్మానించడమైనది.

28/313–ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకొని వెళ్ళి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

29/314– వాయిదా వేయడమైనది.

30/315– వాయిదా వేయడమైనది.

**31/316–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**32/317 –** వాయిదా వేయడమైనది.

**33/318–** వాయిదా వేయడమైనది.

**34/319 –** ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

**35/320–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**36/321–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**37/322–** చట్టాలు రూపుదిద్దేటప్పుడు మేయర్లను, ఛైర్‌పర్సన్స్‌ను సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరించి చట్టము రూపొందించవలసినదిగా కోరుతూ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వున్న యెడల దానికి స్పష్టిపలకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**38/323–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**39/324–** నగర ప్రజలకు అందుబాటులో వుండే విధంగా విజయవాడ నగరములో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**40/325–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**41/326–** నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**42/327–** నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**43/328–** శానిటేషన్ పనికి ఎటువంటి ఆటంకము కలుగకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**44/329–** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌరవ మేయరు గారు సాయంత్రం గం.6.30 ని॥లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.